జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
బుధవారం 4-2-2026 పేజీలు : 10

## విద్యార్థుల ప్రయోగాలు ప్రజల వినియోగం వరకు వెళ్లాలి

2 లో..

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 3( ప్రజాజ్యోతి):** విద్యార్థులు రూపొందించే ప్రాజెక్టులు కేవలం సైన్స్ ఫెయిర్లకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే వస్తువుల్లాగా మారడం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(కుమార్వాడి)లో అటల్ టింకరింగ్ ల్యాబ్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. కరీంనగర్ జిల్లాలోని 17, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 8 అటల్ టింకరింగ్ ల్యాబ్ సౌకర్యం ఉన్న వివిధ పాఠశాల విద్యార్థులు తమ ప్రదర్శనలను ఇక్కడ ఏర్పాటు చేశారు.

# కాంగ్రెస్‌లో టిక్కెట్ల లొల్లి

**జగిత్యాల ప్రతినిధి , ఫిబ్రవరి 3 ,ప్రజా జ్యోతి:**
జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లో బీఫామ్‌ల వివాదం చిచ్చు రేపింది. రోజుకో మలుపు తిరిగిన బి ఫామ్ లొల్లి 30 -20 ఫార్ములా తో ముగిసింది దీంతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మధ్య ఆధిపత్య పోరు మరింత ముదిరింది, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ల పంపిణీ విషయంలో జీవన్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తమ కడుపు కొట్టారని, అతని ఇంటిని ముట్టడిస్తామని కాంగ్రెస్ కార్యకర్తలుహెచ్చరించారు. మొత్తం 50 వార్డుల్లో 30టికెట్లు సంజయ్ కుమార్ వర్గానికి, 20 టికెట్లు జీవన్ రెడ్డి వర్గానికి కేటాయించడంతో విభేదాలుతీవ్రమయ్యాయి. పార్టీ అంతర్గత విషయాల్లో ఎమ్మెల్యే సంజయ్ జోక్యం చేసుకోవడంతో జీవన్ రెడ్డి తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు.




**30-20 ఫార్ములా తో మాజీ మంత్రి జీవన్ రెడ్డి వర్గంలో అసంతృప్తి.పంతం నెగ్గిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్**



# నేను చేసిన తప్పేంటి..

## నాలుగు దశాబ్దాలుగా పార్టీకోసం పని చేయడమే పాపమా

**కష్టకాలంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన**

**కార్యకర్తలకు అండగా ఉండటం నా బాధ్యత... కాదా**

**గుర్తు ఏదైనా నిజమైన కార్యకర్తల కోసం పనిచేస్తా**

**బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే తో చర్చించి జాబితా రూపొందించడం ఏమిటి**

**మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి**

8 లో..

**జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 3, ప్రజాజ్యోతి.:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల జగిత్యాలకు వచ్చిన మిత్రుడు ఎంతటి వారైనా పార్టీ లైన్ దాటితే క్రమశిక్షణ చర్యలు ఉంటాయని అన్నారు.

## పోగొట్టుకున్న బంగారు ఆభరణాలు అప్పగింత

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి



**03,ప్రజాజ్యోతి:** ఓ శుభకార్యానికి వచ్చిన ఓ మహిళ బంగారు ఆభరణాలు గల పర్సును పోగొట్టుకోగా

మిగతా 4లో...

# ఘనంగా ప్రారంభమైన సీఎం కప్ క్రీడా పోటీలు



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడా పోటీలుసుల్తానాబాద్ మండలం, మున్సిపాలిటీ స్థాయి పోటీలు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో దివ్యదర్శనరావు, మున్సిపల్ కమిషనర్ రమేష్, మండల విద్యాశాఖ అధికారి ఆరెపల్లి రాజయ్య, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత శారీరకంగా దృఢంగా ఉండేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, సీఎం కప్ ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రతిభకు మంచి వేదిక లభిస్తోందని పేర్కొన్నారు. క్రీడలతో క్రమశిక్షణ, ఐక్యత పెరుగుతాయని తెలిపారు.ఈ పోటీల్లో వాలీబాల్, కబడ్డీ, ఖో–ఖో, అథ్లెటిక్స్ వంటి విభాగాల్లో పోటీలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్ జి ఎఫ్ కార్యదర్శి తాండ్ర ప్రణయ్, ప్రకాష్ (పెద్దన్న) వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్, సంధ్య, శ్రీవాణి,ఆసియా, సరోజ,స్వప్న,వెంకటేష్, మధుకర్, సంపత్, సత్యం, ఇక్బాల్, అజ్జు, రంజిత్, మమత విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రయోగాలు ప్రజల వినియోగం వరకు వెళ్లాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 3( ప్రజాజ్యోతి):** విద్యార్థులు రూపొందించే ప్రాజెక్టులు కేవలం సైన్స్ ఫెయిర్లకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే వస్తువుల్లాగా మారడం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(కుమార్వాడి)లో అటల్ టింకరింగ్ ల్యాబ్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. కరీంనగర్ జిల్లాలోని 17, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 8 అటల్ టింకరింగ్ ల్యాబ్ సౌకర్యం ఉన్న వివిధ పాఠశాల విద్యార్థులు తమ ప్రదర్శనలను ఇక్కడ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించి మాట్లాడారు. పాఠశాల స్థాయి ఎగ్జిబిషన్ ఎక్కడ జరిగినా అటల్ టింకరింగ్ ల్యాబ్ సౌకర్యం ఉన్న పాఠశాల విద్యార్థులు పాల్గొనడం మంచి విషయమని అన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్, కోతుల సమస్య–పరిష్కారం వంటి ఎన్నో ఆవిష్కరణలను ఈ విద్యార్థులు తమ ప్రాజెక్టుల ద్వారా రూపొందించారని తెలిపారు. జిల్లాలోని 35 పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల ప్రయోగాలను ప్రదర్శించేందుకు, మరిన్ని సైన్స్ ఆవిష్కరణలు రూపొందించేందుకు కరీంనగర్లో జిల్లా సైన్స్ మ్యూజియంను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అటల్ టింకరింగ్ ల్యాబ్, రోబోటిక్స్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ ప్రదర్శనలు అక్కడ ఏర్పాటు చేస్తామని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వస్తువులు వినియోగ వస్తువులుగా మారి సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని అన్నారు. అందుకు విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, యూనిసెడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి గిరిజాశంకర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లోకి మునిపల్లి ఫణిత చేరిక



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 3( ప్రజాజ్యోతి):** కరీంనగర్ 9వ డివిజన్‌కు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త మునిపల్లి ఫణిత కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో ఆమెకు పార్టీలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఫణిత పార్టీలో చేరడం కాంగ్రెస్‌కు మరింత బలం చేకూర్చిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి ఆమె కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నవోదయ పరిమిత సీట్లకు ప్రవేశ పరీక్ష

**చొప్పదండి, ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):** జవహర్ నవోదయ విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి 9వ, 11వ తరగతిలో మిగిలిన సీట్ల కొరకు ఈనెల 7న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బ్రహ్మానంద రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోని అభ్యర్థులు డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ లో జెండర్, పట్టణం ,గ్రామీణ ప్రాంతం, అభ్యర్థి ఫోటో లేనట్లయితే ఈ నెల 4 లోపు చొప్పదండి నవోదయ విద్యాలయ కార్యాలయంలో సరి చేసుకోవాలని తెలిపారు. ప్రతి అభ్యర్థికి వాట్సాప్ లో సమాచారం పంపినట్లు తెలియజేశారు. అభ్యర్థులు వారికి కేటాయించడం సెంటర్ కు ఈనెల 7న ఉదయం 10:30 గంటలకు చేరుకోవాలని చెప్పారు. అభ్యర్థులు తమతో పాటు పరీక్ష ప్యాడ్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ను తీసుకొని రావాలని అన్నారు.

# ఉపాధి హామీ పనులు ప్రారంభం



**కొనరావుపేట: ఫిబ్రవరి.03(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలం శివంగలపల్లె గ్రామంలో ఉపాధి హామీ పనులను ప్రారంభించామని సర్పంచ్ అంబటి చైతన్య శేఖర్ ,తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాభివృద్ధి తో పాటు పేద కుటుంబాలకు ఉపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**ఎమ్మెల్యే విజయరమణారావు**



**సుల్తానాబాద్ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):** పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా, సుఖసంతోషాలతో జీవించాలని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు ఆకాంక్షించారు. సుల్తానాబాద్ మండలం దేవునిపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీలక్ష్మి నంబులాద్రి స్వామి రథోత్సవం, జాతర సందర్భంగా మంగళవారం ఆయన ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో పెద్దపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. వ్యవసాయం, మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలులో గణనీయమైన పురోగతి సాధించామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్**

**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి( 3 ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమల బండ లింగంపల్లి గ్రామాలలో సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్ర చారి ఆదేశాల మేరకు ఎల్లారెడ్డిపేట బీ శ్రీనివాస్ గౌడ్ ఎస్ఐ రాహుల్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ను కరదీపికలను అందజేశారు .ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని పోలీస్ శాఖ వారు ప్రజాసేవలో సామాజిక బాధ్యతగా విద్యను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## జమ్మికుంట మున్సిపల్ బీజేపీ అభ్యర్థులకు బీ- ఫారం లు అందజేత

**జమ్మికుంట, ఫిబ్రవరి03 ( ప్రజాజ్యోతి ):**

జమ్మికుంట మున్సిపల్ 30వార్డులకు బిజెపి అభ్యర్థులను జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణ రెడ్డి ఖరారు చేశారు. బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆకుల రాజేందర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో బీ-ఫారం లను మున్సిపల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. 1- కవిత పోలు, 2-మల్లాడి సుజాత, 3- కొలకాని రాజకుమారి కొలకాని, 4-టెంకురాల కిషోర్, 5- శనిగరపు స్వరూప, 6యం.డి జాహెదా, 7- ఉడుగుల మహెందర్ ,8- దుర్గం సోనీ, 9-పొనగంటి రవికుమార్, 10-చందన దూరపాటి, 11- కడెం సతీష్,12. దాసరి విజయ, 13-కొమ్ము సుజాత,14- పంజాల జ్యోతి,15-అనుకూరి సుధారాణి16-పుల్లూరి ప్రశాంత్, 17-కనుమల్ల గణపతి, 18- లొకిని రాజేష్, 19-రాయబారపు సురేష్,20- గుర్రం కావ్య, 21-నీల కుమార్, 22-కంకణాల రమాదేవి, 23-పత్తి జనార్దన్ రెడ్డి, 24-ట్యాంక్ పుష్పలత, 25-మౌనిక మురికి, 26-కొండాపర్తి విజయ,27-శీలం శ్రీనివాస్, 28- అదువాల కుమార్, 29- టంగుటూరి రాజ్ కుమార్, 30-బచ్చు శివకుమార్.. జమ్మికుంట మున్సిపల్ పై బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని ప్రజల మద్దతు బిజెపి వైపే ఉందని వారు తెలిపారు.

## ఎన్నికల ప్రచార ఖర్చులు పకడ్బందీగా నమోదు చేయాలి

**జిల్లా మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఫిబ్రవరి - 03 (ప్రజాజ్యోతి):**

మున్సిపల్ ఎన్నికలను నేపథ్యంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల వ్యయాలపై పకడ్బందీగా పర్యవేక్షణ చేపట్టాలని వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ ఆదేశించారు.మంగళవారం ఆయన సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలను సందర్శించి, ఎన్నికల అధికారులు, సహాయ వ్యయ పరిశీలకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థుల ఎన్నికల వ్యయాల నమోదు, లెక్కల నిర్వహణ, రోజువారీ వ్యయ నివేదికల సమర్పణ విధానం వంటి అంశాలపై సవివరంగా చర్చించారు.ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఖర్చును నిబంధనల ప్రకారం నమోదు చేయాలని, వ్యయ రిజిస్టర్లు రోజువారీగా అప్డేట్ చేయాలని ఆయన సూచించారు. ప్రచార కార్యక్రమాలు, వాహనాల వినియోగం, ప్రచార సామగ్రి, సభలు, సమావేశాలు తదితర ఖర్చులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ సమన్వయంతో పనిచేసి అక్రమ ఖర్చులు, అనుమానాస్పద లావాదేవీలను గుర్తించాలని తెలిపారు.అభ్యర్థులకు ఎన్నికల వ్యయాలపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు, వారు సమయానికి ఖర్చుల వివరాలను సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.శిక్షణలో నోడల్ అధికారులు నవీన్ కుమార్, భారతి పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట ఏఎస్ఐ గా పంపరి చంద్రశేఖర్

**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 3( ప్రజా జ్యోతి ):**



ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా పంపరి చంద్రశేఖర్ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టారు గతంలో చందుర్తి పోలీస్ స్టేషన్లో పని చేశారు ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో పనిచేసే బదిలీపై వెళ్లిన పాషా సిరిసిల్లకు బదిలీ అయ్యారు.

# ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలోకి భారీ చేరికలు

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 3( ప్రజాజ్యోతి):**



కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో బీజేపీ నుంచి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. 10వ డివిజన్ నుంచి దేవసాని వేణు, 62వ డివిజన్ నుంచి దిండిగాల శ్రీదేవి రమేష్, 8వ డివిజన్ నుంచి మేకల మానేటి అశోక్ రెడ్డి, 30వ డివిజన్ నుంచి మేకల రమ్యశ్రీ, రాజకుమార్ తదితరులు తమ అనుచరులతో కలిసి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు.రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సింహం గుర్తుపై పోటీకి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సిద్ధమవుతోందని నేతలు తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల శాఖ మరియు గ్రామ సర్పంచ్ పాటు పాలకవర్గంతో కలసి ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్ పంపిణీ

**గంభీరావుపేట్ 3 ఫిబ్రవరి (ప్రజా జ్యోతి):**



భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల శాఖ మరియు గ్రామ సర్పంచ్ పాటు పాలకవర్గంతో కలసి ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్ పంపిణీ న్యూ గ్యాస్ శ్రీరామ ఏజెన్సీ ద్వారా గంభీరావుపేట పట్టణంలో ఉచిత గ్యాస్ కనెక్షన్ ,( బుడ్డి స్టవ్ రెగ్యులేటర్ )పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లు గారి పద్మ గారు మాట్లాడుతూ కట్టెల పొయ్యిలతో కళ్ళలో నుండి నీరు కారడంతో అనేక అనారోగ్యం సమస్యలు వచ్చేవి దీనిని దృష్టిలో పెట్టుకొని ఆడ తల్లులపై దయవుంచి ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇస్తున్నటువంటి నరేంద్ర మోడీ గారికి మా గ్రామ మహిళల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. దీఙా మండల అధ్యక్షులు కోడె రమేష్ మాట్లాడుతూ భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు దేశంలో గల ఆడతల్లిన కళ్ళలో వెలుగులు నింపడానికి మరియు ఆరోగ్యాన్ని కాపాడడానికి శివరాత్రి 2.0 కానుకగా 25లక్షల మహిళలకు ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ఇవ్వడానికి శ్రీకారం చుట్టారు కావున అర్హులైన వారందరూ సకాలంలో సంబంధిత ధ్రువపత్రాలను శ్రీరామ న్యూ గ్యాస్ ఏజెన్సీ వారికి అందించి బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ గారు ఇస్తున్నటువంటి ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్ పొందవలసిందిగా కోరుతూ ప్రతి గ్యాస్ బుడ్డి పై 300 రూపాయల సబ్సిడీని ఇవ్వడంతో పాటు సంవత్సరానికి 12 గ్యాస్ సిలిండర్లను అందిస్తున్న భారతదేశ బిజెపి ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారికి భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల శాఖ తరఫున మరియు గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం లబ్ధిదారులు ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి మరియు వార్డు సభ్యులు మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ మరియు జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ బిజెపి సీనియర్ పత్తి స్వామి కిషన్ రావు డాక్టర్ సత్యనారాయణ శ్రవణ్ యాదవ్ దేవేందర్ యాదవ్ శ్రీనివాస్ చారి ఎల్లం రాజు తిరుపతి నాయకులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్



**వేములవాడ, ఫిబ్రవరి, 3: ప్రజాజ్యోతి:**

భీమేశ్వర ఆలయంలో పూజలు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలోరానున్నమహాశివరాత్రి జాతర ఏర్పాట్లను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగాభీమేశ్వరప్రధానఆలయానికివచ్చేభక్తులు,వృద్ధులు,దివ్యాంగులకు,సౌకర్యవంతమైనదర్శనంకల్పించేందుకువీల్‌చైర్,సదుపాయంతోనూతనంగా,ఏర్పాటుచేసినర్యాంపునుపరిశీలించారు….అలాగే లడ్డూ కౌంటర్, పార్కింగ్ ప్రాంతాలు, క్యూ లైన్లు, చలువ పందిళ్లు, టెంట్లు, వీఐపీ రోడ్డు, టాయిలెట్స్, శివార్చన స్టేజీ,నూతనంగాఏర్పాటుచేయనున్న క్యూ లైన్లు, పార్వతీపురం ధర్మశాల రోడ్డుతోపాటు ఆలయ పరిసరాల్లోని వివిధ ప్రాంతాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు.

భీమేశ్వరస్వామివసతిగృహంలోఏర్పాటుచేసినప్రోటోకాల్,కార్యాలయంలోరూ.1000వేదఆశీర్వచనం,రూ.500స్పెషల్,కోడె,రూ.300,రూపాయలుస్పెషల్,దర్శనంటికెట్స్అందుబాటులోఉన్నట్లుఅధికారుల ద్వారా తెలుసుకున్నారు.భీమేశ్వర ఆలయంలో పూజలులిఅనంతరంశ్రీభీమేశ్వరస్వామివారిని అదనపు కలెక్టర్ గడ్డంనగేష్‌దర్శించుకునిప్రత్యేకపూజలుచేశారు.పూజలఅనంతరం స్వామివారిమండపంలోఆలయఈవోశ్రీమతి.ఎల్.రమాదేవి,స్వామివారిప్రసాదాన్నిఅందజేశారు..కార్యక్రమంలో ఆర్ అండ్ బీ డీఈలు శాంతయ్య, వరప్రసాద్, ఆలయ డీఈలు రఘునందన్, మహిపాల్రెడ్డి,ఏ.ఈ.ఓ,లుఉదయకుమారి,శ్రావణ్,కుమార్,బ్రహ్మం,అన్న,శ్రీనివాస్,ఆలయఅర్చకులు,వేద పండితులుమరియుఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ సాగుతో అధిక దిగుబడి దీర్ఘకాలంపాటు ఆదాయం

**-పంట సాగులో జిల్లా మరింత ముందడుగు**

**-ఒకే రోజులో 110 ఎకరాల్లో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమం**

**-ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలో మెగా ప్లాంటేషన్ లో పాల్గొన్న ఇంచార్జి కలెక్టర్**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఫిబ్రవరి -- 03 (ప్రజాజ్యోతి):** ఆయిల్ పామ్ పంట సాగు ద్వారా రైతులు అధిక దిగుబడితో పాటు దీర్ఘకాలంపాటు అధిక ఆదాయాన్ని సాధించవచ్చని ఇంచార్జ్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.జిల్లావ్యాప్తంగా మంగళవారం ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, రైతులతో కలిసి ఆయిల్ పామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఇంచార్జి కలెక్టర్, ఆయిల్ పామ్ పంటకు ప్రభుత్వ సహకారం, సబ్సిడీలు, మార్కెటింగ్ సదుపాయాలు, భవిష్యత్‌లో వచ్చే ఆదాయం, తదితర అంశాలపై వివరించారు.మెగా ప్లాంటేషన్ లో భాగంగా ఈరోజు జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల్లో కలిపి మొత్తం 32 మంది రైతుల ద్వారా 110 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకుని, ప్రణాళిక ప్రకారం విజయవంతంగా పూర్తి చేశామని వెల్లడించారు.ఆయిల్ పామ్ పంట సాగు ఆవశ్యకతను, అధిక దిగుబడి, లాభాలను తెలుసుకుని ఆసక్తితో ముందుకు వచ్చిన రైతులను ఇంచార్జి కలెక్టర్ అభినందించారు. ఆయిల్ పామ్ సాగుకు ఇక్కడి రైతులు తీసుకున్న నిర్ణయం ఇతర రైతులకు ఆదర్శంగా నిలవాలని, మీ అనుభవాలను పక్క గ్రామాల రైతులతో పంచుకుని ఆయిల్ పామ్ పంట సాగుపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు.ఆయిల్ పామ్ పంటను సాగు చేసేందుకు రైతులు ఆసక్తితో ముందుకు రావాలని, ఈ పంట అన్ని కాలాలకు అనుకూలంగా ఉంటుదని, నాలుగో సంవత్సరం నుంచి దిగుబడి, ఆదాయం వస్తుందని వెల్లడించారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణం పెంచేందుకు పీఏసీఎస్ లకు, ఉద్యానవన, వ్యవసాయ శాఖ ఏఓలకు, ఏఈవోలకు లక్ష్యం కేటాయించామని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులకు ఉద్యానవన, వ్యవసాయ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం, వివిధ ప్రాంతాల్లో ఆయిల్ పామ్ సాగుతో లాభాలు ప్రభుత్వ సహకారం, సబ్సిడీలు వివరిస్తూ.. కరపత్రాలు సిద్ధం చేసి పంపిణీ చేయించామని, బోయినపల్లి మండలంలో ఇప్పటికే సాగు చేసిన రైతులతో సమావేశాల్లో మాట్లాడించి.. అవగాహన కల్పించామని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేటకు మన జిల్లా నుంచి గత నెల 19వ తేదీన ఆయిల్ పామ్ సాగు, ఫ్యాక్టరీ సందర్శనకు సుమారు 50 మంది రైతులను పంపించామని, సందర్శన అనంతరం ఆ రైతులు సాగుపై సంతృప్తి వ్యక్తం చేయడం తోపాటు ఆసక్తి చూపిస్తున్నారని వెల్లడించారు.జిల్లాలో గత సంవత్సరం జూలై నుంచి ఇప్పటి దాకా 67 మంది రైతుల నుంచి 257 ఎకరాల్లో 110 టన్నులు ఆయిల్ పామ్ పంటను సేకరించడం జరిగిందని పేర్కొన్నారు. ఒక్కో టన్నుకు రూ.20,456 మద్దతు ధర ప్రస్తుతం ఉందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ఎక్కువ మంది కూలీలు అవసరం లేదని, నిర్వహణ ఖర్చు తక్కువ ఉంటుందని తెలిపారు. పంట విక్రయించేందుకు ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లాలోని నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఉందని వెల్లడించారు. మిగితా అన్ని పంటలతో పోలిస్తే దీని సాగుతో ఎన్నో లాభాలు ఉన్నాయని, అటవీ జంతువుల బాధ ఉండదని, పర్యావరణ సమస్యలతో ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. అంతర పంటలుగా కూరగాయలు, ఇతర పంటలు సాగు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం వల్లంపట్ల గ్రామంలో 2022 సంవత్సరంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటి పంటను సాగు చేస్తున్న తీరును ఇంచార్జి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతును అడిగి సాగు వివరాలను ఆరా తీశారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ ఫారూక్, వ్యవసాయ అధికారులు, ఉద్యానవన అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించండి విప్ ఆది శ్రీనివాస్





**వేములవాడ, ఫిబ్రవరి, 3: ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు..మంగళవారం వేములవాడ మున్సిపల్ పరిధిలోని 26 వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.వారు మాట్లాడుతూ ఈ నెల 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు.రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది, వేములవాడ లో నేను ఎమ్మెల్యే గా ఉన్నాను పట్టణంలో, రాజన్న ఆలయం అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని,అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు.గతంలో బీజేపీ,బీఆర్ ఎస్ పార్టీలకు అవకాశం ఇచ్చారని,గతంలో వారికి అవకాశం ఇస్తే వేములవాడ పట్టణ అభివృద్ధిని విస్మరించరని,ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చేసిన అభివృద్ధి పనులను బేరీజు వేసుకోవాలన్నారు.రాజన్న ఆలయాన్ని 4 ఎకరాల విస్తరణలో అభివృద్ధి చేస్తున్నామని,ఒక కన్ను రాజన్న ఆలయం ఇంకో కన్ను పట్టణ అభివృద్ధిగా ముందుకు పోతున్నమని వెయ్యి సంవత్సరాల పాటు ఉండేలా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం అన్నారు.50 ఏళ్ల రాజన్న భక్తులు,పట్టణ ప్రజలు ఎదురు చూస్తున్న రోడ్డు వెడల్పు పనులు శరవేగంగా సాగుతున్నాయని,ప్రజలు కోరుకొనే విధంగా అభివృద్ధి చేస్తున్నాం అన్నారు.పట్టణ ప్రజలు మీకు విజ్ఞప్తి చేస్తున్నాను, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి, మీ వార్డు అభివృద్ధి చేసే బాధ్యత నాదన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ కి వేయాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్నారు వేములవాడ ఎమ్మెల్యే గా నేను మీకు అండగా ఉన్న ,నాకు చెయ్యి తిరిగే విధానంగా అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించలని పిలుపునిచ్చారు.

# జమ్మికుంట మున్సిపల్ అభ్యర్థులకు బి ఫారం లు అందజేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట మున్సిపల్ పై బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం**

**హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**



**జమ్మికుంట, ఫిబ్రవరి03 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపల్ 30వార్డుల అభ్యర్థులను హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బీ-ఫారం అందించి ఖరారు చేశారు. 1- పోలు దివ్య, 2- పొలానేని శిల్ప, 3- పూరెల్ల శ్రీనిధి, 4- పోలేని అజయ్ రావు,5- యాట్ల జ్యోతి, 6. పొనగంటి విజయలక్ష్మి, 7. ఏబూసి ఆర్యన్ కౌశిక్, 8- కొలువురి సురేష్, 9-పొన్నగంటి రాము, 10-బిట్ల స్వరూప,11-పొన్నగంటి సంపత్,12-చుంచు రమాదేవి,13. దయ్యాల సుజాత,14- మైసా శిరీష, 15-తనుగుల తిరుమల,16-కొలుగూరి సురంజన్,17-పోడేటి రామస్వామి,18- కూతాడి తిరుపతి,19 - ముంతాజ్ అలీ,20- కొక్కుల శ్రీలత, 21-చింతల శ్రీనివాస్, 22- మంద రాధా, 23. తక్కలపల్లి రాధిక,24- చిలివేరి స్వాతి, 25. బచ్చు మాధవి, 26-ముద్రగడ పద్మప్రియ, 27-గాజుల భాస్కర్, 28-చొప్పరి తిరుపతి, 29- లెంకలపల్లి అశోక్, 30. రామడుగు రవీందర్ రావు లకు అందజేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట చైర్మన్ కైవసం చేసుకొని జమ్మికుంట లోని అన్ని వార్డులను అద్భుతంగా అభివృద్ధి చేసి తీర్చిదిద్దుతామని పాడి కౌశిక్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# పోగొట్టుకున్న బంగారు ఆభరణాలు అప్పగింత





**కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 03,ప్రజాజ్యోతి:** ఓ శుభకార్యానికి వచ్చిన ఓ మహిళ బంగారు ఆభరణాలు గల పర్సును పోగొట్టుకోగా కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు కనుగొని బాధితురాలకు అప్పగించారు, వన్ టౌన్ సీఐ రాంచందర్ రావు తెలిపిన వివరాల ప్రకారం రామడుగు మండలానికి చెందిన బొజ్జ లక్ష్మి (55) అనే మహిళ, ఇల్లందకుంట మండలం జవారిపేట గ్రామంలో తన బంధువుల ఇంట్లో జరిగే శుభకార్యానికి హాజరయ్యేందుకు మంగళవారం కరీంనగర్ చేరుకున్నారు.ఈ క్రమంలో కరీంనగర్ బస్టాండ్ సమీపంలో ఆమె తన పర్సును పొరపాటున పోగొట్టుకుంది. పర్సు కనిపించకపోవడంతో కంగుతిన్న బాధితురాలు వెంటనే పోలీసులను ఆశ్రయించింది .ఫిర్యాదు అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగి బస్టాండ్ పరిసరాల్లోని సీసీ కెమెరాలను పరిశీలించారు.పర్సును ఒక ఆటో డ్రైవర్ తీసుకున్నట్లు గుర్తించిన పోలీసులు, విచారణలో అతను భగత్ నగర్ కు చెందిన కోలపూరి జగన్ గా గుర్తించారు, అతనిని సంప్రదించగానే జగన్ స్పందిస్తూ తనకు పర్సు దొరికిన మాట వాస్తవమేనని అంగీకరించారు.అందులో ఉన్న తులంన్నర బంగారు రింగుమూడు బంగారు గుండ్లు,750 రూపాయల నగదును భద్రంగా పోలీసులకు అప్పగించారు.ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ జగన్ నిజాయితీని సీఐ రాంచందర్ రావు, ఎస్సై రాజన్న ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు సహకారం అందజేస్తాం

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర ఫిబ్రవరి 03:(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలంలోని బూరుగుపల్లి గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధి హామీ నిధులు రూ. 8 లక్షల తో నిర్మించిన టాయిలెట్లను ప్రారంభించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం సహకారంతో పాఠశాలలో ఏర్పాటుచేసిన లైబ్రరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ విద్యార్థుల కోరిక మేరకు పాఠశాలలో డైనింగ్ హాల్, తరగతి గదుల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మాలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. చొప్పదండి నియోజకవర్గం లోని కొత్త పాఠశాలల అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. బూరుగుపల్లి ప్రభుత్వ పాఠశాలలో లైబ్రరీ ఏర్పాటుకు సహకరించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంను ఈ



సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, స్థానిక సర్పంచ్ దూలం కల్యాణ్, తాసిల్దార్ అంబటి రజిత, ఎండిఓ దామ్ రాము, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ముద్దం నగేష్,ఉప సర్పంచ్ తిరుపతి,సాగి అజయ్ రావు, దూలం శ్రీనివాస్, దూలం అంజయ్య,బుర్గు గంగన్న,మరియు నాయకులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లు: లడ్డు సత్రంలోవిస్తృతపారిశుద్ధ్యచర్యలు



**వేములవాడ, ఫిబ్రవరి, 3: ప్రజాజ్యోతి.** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో రాబోయే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకునివిస్తృతఏర్పాట్లు చేపడుతున్నారు.ఇందులో భాగంగా ఆలయ లడ్డు సత్రంలో ఈరోజు 1500కు పైగా లడ్డు, ట్రేలు,వేడి నీరు మరియు సర్ఫ్ ఉపయోగించి శుభ్రపరచి పారిశుద్ధ్యచర్యలునిర్వహించారుఈ పనులను ఆలయ లడ్డు సత్రం ఔట్సోర్సింగ్ ఉద్యోగులు చేపట్టగా, పనుల నాణ్యతను సీనియర్ అసిస్టెంట్,బొడుసు. మహేష్ కుమార్ ప్రత్యక్షంగా పరిశీలించారు. భక్తులకు పరిశుభ్రమైన ప్రసాదం అందించాలనే లక్ష్యంతో చర్యలు చేపట్టినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# బొప్పాపూర్ విద్యార్థిని రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని







రాచర్ల బొప్పాపూర్ పీఎంశ్రీ పాఠశాల విద్యార్థిని ఫిబ్రవరి ఒకటి కరీంనగర్ నగునూరులో 16 సంవత్సరాల లోపు బాల బాలికల జిల్లా స్థాయి వాలీబాల్ సెలక్షన్ లో బి శృతిక ,బి అనూహ్య ,అనే విద్యార్థులను రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యా ఈనెల ఐదు నుంచి ఎనిమిది వరకు నిజామాబాద్ జిల్లా కమ్మర్పల్లిలో జరుగుతాయి. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పిడి అక్బర్ తెలియజేశారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మధు మాలతి ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# తాగునీటి కొరత లేకుండా చూడాలి

### - ఇంచార్జ్ ఎంపీడీవో శ్రవణ్ కుమార్

**రామడుగు,ఫిబ్రవరి03, (ప్రజా జ్యోతి):** వేసవికాలం వస్తున్నందున గ్రామంలో తాగునీటికి



ఇబ్బంది ఏర్పడకూడదని ఇంచార్జ్ ఎంపీడీవో శ్రవణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం రామడుగు మండలంలోని షానగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.గ్రామంలోని చేతి పంపులు,కరెంటు మోటార్లు, మంచినీటి బావులు వాటి వివరాలను వేసవికాలంలో వాటిలో నీటి లభ్యత వివరాలు.మిషన్ భగీరథవాటర్ నుంచి నీటి సరఫరా వివరాలు అధికారులతో గ్రామపంచాయతీ పాలకవర్గం సిబ్బంది సహకారంతో వేసవి కాలంలో తాగునీటికి ఇబ్బంది రాకుండా చూడాలన్నారు.గ్రామంలోని మంచినీటి బావులను చేతిపంపులను వాటర్ ట్యాంకులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గునుకొండ శైలజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ గ్రిడ్ డి ఈ సందీప్, ఏయి అజీమ్ ఉద్దీన్, ఆర్డబ్ల్యూఎస్ ప్రకాష్ ఉప సర్పంచ్ చిరుత అంజయ్య మాజీ సర్పంచ్ గునుకొండ అశోక్ పంచాయతీ కార్యదర్శి మధుసూదన్ వార్డు సభ్యులు పర్లపల్లి నరేష్ సైతీల్ల స్వప్న తిరుపతి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# రోడ్డుపై పుట్టినరోజు వేడుకలు తల్వార్‌తో హంగామా

### మత్తులో ఇద్దరిపై దాడి,యువకుల అరెస్ట్

**కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 03,ప్రజాజ్యోతి:** తల్వార్‌తో రోడ్డుపై నిర్వహించిన పుట్టినరోజు వేడుకలు ఉద్రిక్తతకు దారితీశాయి.మత్తులో ఇద్దరిపై దాడి చేయగా దాడికి పాల్పడ్డ యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు, కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ రూరల్ మండలం రేకుర్తి గ్రామంలో.జనవరి 31 అర్ధరాత్రి 12 గంటల సమయంలో నడి రోడ్డుపై ఓ మైనర్ కు సంబంధించిన బర్త్ డే పార్టీ జరుపుకున్నారు. కారుపైకి ఎక్కి కేక్ ను తల్వార్ తో కట్ చేయడంతో పాటు బాణాసంచా కాలుస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేశారు.ఇదే సమయంలో రేకుర్తిలోని సమ్మక్క సారలక్క జాతరలో వేసిన టెంట్లను ఓ వాహనంలో డి యుగంధర్, చరణ్ లు అక్కడే ఉన్న టెంట్ హౌజ్ కు తీసుకుని వచ్చారు. వాహనంలోని టెంట్లను దింపుతుండగా బర్త్ డే జరుపుకుంటున్న వారిని చూసి బర్త్ డ్ బ్యాచ్ టెంట్ హౌజ్ వద్ద ఉన్న వీరిని గమనించి బూతులు తిడుతూ చరణ్ పై దాడికి పూనుకున్నారు. బూతులు తిడుతూ పిడిగిద్దులు గుద్దుతూ విచక్షణ మరిచిన వారిని నియంత్రించేందుకు ప్రయత్నించిన యుగంధర్ పై కర్రలు, బండలతో దాడి చేశారు. అంతేకాకుండా తమ వద్ద ఉన్న డబ్బులు ఇవ్వాలని లేనట్లయితే చంపుతామని బెదిరించడంతో చరణ్ వద్ద ఉన్న రూ. 2 వేలు, మొబైల్ ఫోన్ వారికి అప్పగించాడు.యుగంధర్ కూడా తన వద్ద ఉన్న మొబైల్ ఫోనును ఇవ్వడా దానిని నేలకేసి కొట్టారు. ఇదే సమయంలో



అటుగా వెలుతున్న స్థానికులు బర్త్ డే బ్యాచ్ ను చెదరగొట్టి బాధితులను ఆసుపత్రికి పంపించారు. తమ వద్ద ఉన్న రెండు మొబైల్ ఫోన్ల విలువ రూ. 40 వేల వరకు ఉంటుందని బాధితులు తెలిపారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు నిందితులను గుర్తించి అరెస్ట్ చేయడం జరిగిందని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి తెలిపారు.వీరిలో ముగ్గురు మేజర్లు వాలకుంట్ల అజయ్, ముక్కెర విఘ్నేష్, గుంజ రంజిత్ లను అరెస్ట్ చేశామని, నిందితుల్లో ఆరుగురు మైనర్లు ఉన్నారని సీఐ తెలిపారు,ప్రజా రహదారిపై అనుమతి లేకుండా వేడుకలు నిర్వహించడం,ఆయుధాలతో హంగామా చేయడం చట్ట విరుద్ధమని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

# నాగెపల్లి అభివృద్ధికి మంత్రి శ్రీధర్‌బాబుకు వినతి

**రామగిరి, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని నాగెపల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని నాగెపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును కోరారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాగెపల్లి గ్రామంలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామ అభివృద్ధికి సంబంధించి తాగునీరు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు తదితర అవసరాలను వివరంగా ప్రస్తావిస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని కోరగా, మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా



స్పందించినట్లు మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు తెలిపారు. నాగెపల్లి గ్రామ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి అవసరమైన నిధులు మంజూరు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాటి శ్రీనివాస్, కొండవేన ప్రభాకర్, కొండవేన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు తమ హక్కుల అవగాహనతోనే రక్షణ

**రామగిరి, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి) :** మహిళలు తమ హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమపై జరుగుతున్న అన్యాయాలు, లైంగిక వేధింపులు, బాల్య వివాహాల వంటి సమస్యల నుంచి రక్షణ పొందగలరనే లక్ష్యంతో రామగిరి మండలంలోని బేగంపేట్ గ్రామంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 'ఆశా డే' సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం--2013, బాల్య వివాహ నిషేధ చట్టం--2006ల ఉద్దేశాలు, అమలు విధానాలపై మహిళలకు వివరించారు. మహిళలపై లైంగిక వేధింపులను అరికట్టేందుకు ప్రతి కార్యాలయంలో ఏర్పాటు చేయాల్సిన అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఐసీసీ) ప్రాధాన్యతను వివరించారు. జిల్లా మహిళా సాధికారత కేంద్ర జెండర్ స్పెషలిస్ట్ జె.సుచరిత మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా అందుతున్న సేవలు, విద్య యొక్క ప్రాముఖ్యత, మహిళలకు ఉపయోగపడే టోల్ ఫ్రీ నెంబర్లు, చట్టపరమైన రక్షణపై అవగాహన కల్పించారు. బాలికలకు 18 సంవత్సరాల లోపు వివాహం జరగడం వల్ల కలిగే మానసిక, శారీరక, ఆర్థిక దుష్పరిణామాలను



వివరించారు. అలాగే బాలల, మహిళల హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వాటి వినియోగం, మాదక ద్రవ్యాల వల్ల వ్యక్తి, కుటుంబం, సమాజానికి కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. మహిళలు చట్టాలను తెలుసుకొని ధైర్యంగా తమ హక్కుల కోసం ముందుకు రావాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డా. ప్రదీప్ కుమార్, సిహెచ్ఓ భరత్, ఎంపిహెచ్ఈఓ సీతారామయ్య, డీ-డీ అడిక్షన్ సెంటర్ కోఆర్డినేటర్ శ్యామల, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తోగురుమామిడికుంట లో ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం

**చొప్పదండి, ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):** చొప్పదండి పురపాలక సంఘ ఎన్నికలలో భాగంగా 1 ,2 వ వార్డుల నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న సరిత, సునీత తరపున ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం తొగరిమామిడికుంటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ వొల్లాల కృష్ణ హరి, కిసాన్ సెల్ నాయకులు



పురం రాజేశం, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# క్యాన్సర్ మహమ్మారిని పారద్రోలాలి

## జడ్జి దుర్గం గణేశ్

**సుల్తానాబాద్ ఫిబ్రవరి 3 ( ప్రజా జ్యోతి ):** క్యాన్సర్ మహమ్మారిని పారద్రోలాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో పేషంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పేషంట్లకు క్యాన్సర్ వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి వ్యాధి పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ఆస్పత్రి సూపరింటెండెంట్ రమాదేవి, న్యాయవాదులు మాదూరి ఆంజనేయులు, వొద్దాల రవీందర్,



జోగుల రమేష్, ఎస్సై వేణుగోపాల్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# డిఫెన్స్ రంగంలో 30 ఉద్యోగాలకు ఎంపిక అయినా తేజాస్ అకాడమీ విద్యార్థులు

**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి ):** నగరంలోని తేజాస్ అకాడమీ నుండి 30 మంది విద్యార్థులకు డిఫెన్స్ రంగంలో ఉద్యోగాలు సాధించడం జరిగిందని తేజాస్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ సతీశ్ రావు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ సతీశ్ రావు మాట్లాడుతూ... మా విద్యార్థులు 15 మంది విద్యార్థులు ఇండియన్ నావిలో ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగిందని వీరందరూ ఫిబ్రవరి నెలలో ట్రెనింగ్ సెంటర్లలో రిపోర్ట్ చేయాల్సి ఉందని తెలిపారు. అదే విధంగ మరో 15 మంది విద్యార్థులు ఎస్ఎస్సి జిడి ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగిందని వీరందరూ 2026 ఫిబ్రవరి నెలలో ట్రెనింగ్ సెంటర్లో రిపోర్ట్ చేయాల్సి ఉందన్నారు. వరుసగ మా తేజాస్ నుండి విద్యార్థులు కాంపిటీటివ్ పరీక్ష లలో ప్రతిభకనబర్చి ఉద్యోగాలు సాధిస్తునందుకు మాకు సంతోషంగా ఉందని, మా





తేజాస్ లో 2026 -2027 విద్యాసంవత్సరం నుండి బాలికలకు కూడా డిఫెన్స్ కోచింగ్ ప్రారంభిస్తున్నామని అదే విధంగ ఐఐటి - జేఈఈ , నీట్ లో కూడా మా విద్యార్థులు ర్యాంకులు సాధించాలని ఎలివేట్ అనే ప్రోగ్రాం ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇది హైదరాబాద్ లోని శ్రీ చైతన్య ఇన్ఫినిటీ లెర్న్ తో భాగస్వామ్యం కుదుర్చుకున్నామన్నారు. ఇది హైదరాబాద్ శ్రీ చైతన్య వారి ప్రోగ్రాం, శ్రీ చైతన్య హైదరాబాద్ వారి ఫ్యాకల్టీ తో రెండు షెడ్యూల్ తరగతులు, స్టడీ అవర్, పరీక్షలు ఏర్పాటు చేయడం జరుగుతుందని 30 మంది ఉద్యోగాలకు ఎంపిక కావడానికి వారి తల్లిదండ్రుల, పిల్లల, ప్రిన్సిపాల్స్ పట్టుదలనే కారణం అని తేజాస్ అకాడమీ చైర్మన్ సి హెచ్. సతీశ్ రావు తెలిపారు.

# హుజురాబాద్ మున్సిపల్ బిజెపి అభ్యర్థులకు బీఫామ్ అందజేత


**జమ్మికుంట, ఫిబ్రవరి03 ( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ మున్సిపల్ 30 వార్డుల అభ్యర్థులకు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి బీ- ఫారం అందజేశారు. 1-మధిర కోమల,2- దున్నపోతుల ఎల్లమ్మ,3- తిప్పబతిని రాజు, 4- అంకటి రత్నమ్మ, 5- బుసుమల్ల స్రవంతి,6- ఎర్ర వరప్రసాద్,7- ఇల్లందుల ప్రణీత్, 8- యాల్ల రమ,9- మొలుగూరి రాజు,10- కొలుగూరి సుమలత, 11- గోవిందుల భాస్కర్, 12- కె శ్రీధర్, 13- కొలుగూరి శిరీష, 14- గంట సంపత్, 15-కూతాడి కుమారస్వామి, 16-బొడిగ రాద, 17- యాంసాని శశిధర్, 18- కొలిపాక స్నేహలత, 19- మోటపోతుల రాకేష్, 20-దామెర అనూష, 21- పంజాల మనోజ్, 22- సబ్బాని మాధవి,23- కాళిదాస్ లక్ష్మీ దుర్గ, 24- మాసాడి ముత్యంరావు,25- కొండ ప్రశాంతి, 26- బోనగిరి ప్రవీణ్, 27- తాళ్లపల్లి దేవేంద్ర, 28- రాధా స్వామి, 29- గంగిశెట్టి ప్రభాకర్, 30- ఎర్ర వసంత లకు బీఫారం అందజేశారు.

# కోతుల దాడిలో రైతుకు తీవ్ర గాయాలు



**కాల్వ శ్రీరాంపూర్ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామానికి చెందిన .. కల్వల శ్రీనివాస్ రెడ్డి. అనే రైతు మంగళవారం రోజునపొలం వద్దకు వెళుతుండగా .చెట్టుపై గల కోతుల గుంపు ఒకేసారి దాడి చేసింది .దీంతో రైతు కాలు చెయ్యి విరిగింది.చికిత్స నిమిత్తం కుటుంబీకులు జమ్మికుంట ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స నిర్వహించిన. వైద్యులు. వారి సూచనల మేరకు. మెరుగైన వైద్యం కొరకు. హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. ఏ ఊరిలో చూసినా కోతుల దాడిలో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నాయి అన్నారు సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకొని కోతులను పట్టించి వాటినుండి .కాపాడాలని. ప్రజలు కోరుతున్నారు.

# కాపు సంఘం నూతన అధ్యక్షులుగా సంతోష్



**ధర్మారం,ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు మంగళవారం సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కాపు సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు.సంఘం అధ్యక్షుడిగా జంగిలి సంతోష్, ఉపాధ్యక్షులుగా బొక్కల రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా జంగిలి రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీకి మున్నూరు కాపు సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# మోట్లపల్లిలో పశువైద్య శిబిరానికి భారీ స్పందన

**కాల్వ శ్రీరాంపూర్ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మోట్లపల్లి గ్రామంలో .పీవీ నరసింహారావు .పశు వైద్య విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ సుధీర్ బాబు. ఆధ్వర్యంలో నిర్వహించిన. ఉచిత వైద్య శిబిరాన్ని. సర్పంచ్ తుల మనోహర్రావు



ప్రారంభించారు ..పశువులకు డాక్టర్లు వైద్యం అందించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారులుడాక్టర్ సురేష్. శైలజ .డాక్టర్లు ప్రదీప్ రెడ్డి దీపిక .నీరజ .ప్రణయ్ .పండిత్ రెడ్డి. వైద్య సిబ్బంది.గొర్రె మేకల సొసైటీ జిల్లా అధ్యక్షులు మేకల మల్లేష్ యాదవ్ .వైద్య సిబ్బంది గ్రామ పాలకవర్గం .తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ, 28వార్డుల,బిజెపి అభ్యర్థులనుగెలిపించండి.ప్రతాప రామక్రిష్ణ



**వేములవాడ, ఫిబ్రవరి, 3: ప్రజాజ్యోతి.**
వేములవాడ పట్టణం లోని పద్మశాలి, కల్యాణ మండపం లో మంగళవారం, రోజున, వేములవాడ పట్టణ అధ్యక్షులు, రాపెల్లి. శ్రీధర్, అధ్యక్షతన, బీజేపీ, కార్యకర్తలు, సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా,వేములవాడ,కాంస్టెన్సీఇంచార్జి,వికాస్,బాబు,మాజీజిల్లా,అధ్యక్షులు,,ప్రతాప.రామక్రిష్ణ,ఆధ్వర్యంలోబీజేపీ కౌన్సిలర్, అభ్యర్థులు కు, బీపామ్స్,ఇవ్వడంజరిగింది. 1.మేకల.రేనా,2.గుడిసె.లక్ష్మి,3.చిట్యాల.లక్ష్మి,4.రేగుల.రాజ్‌కుమార్,5.లాల.శ్రీలత,6.పల్లపు.లక్ష్మణ్,7.సామల.శివాని,8.మైలారం.శ్రీనివాస్,9.శాతాని.అనూష,10.మంగేరీ.స్వప్న,11. ద్వారక. శ్రీదేవి, 12. సార్ల. చారి, 13. పారేటి. శ్రీలత,14.లక్కాకుల.శ్రీనివాస్,15ముదాం.శంకర్,16.వంగల.శ్రీనివాస్,17.కొండ్లపు.చిన్నముత్యం,18.కాసారపు.అభిషేక్,19.రేగుల.రాధిక, 20.కుమ్మరి.శంకర్,21.మహంకాళి.శ్రీనివాస్,22.బచ్చు.శిరీష,23.బోనాల.సాగరిక,24.రాపెల్లి.శ్రీధర్,25.బిల్ల.కృష్ణ,26.మామిండ్ల.అమర్నా, 27.రేగుల.రేణుక,28.ప్రతాప.హిమబిందు.మంగళవారంరోజునబీ.పామ్స్ఇచ్చారు.వీరినిబీజేపీఅధిష్టానం,అన్నిరకాలుగాచర్చించి,వీరినిఎంపికచేసినట్లు,మాజీజిల్లాఅధ్యక్షులు,ప్రతాప.రామక్రిష్ణ,చెప్పారు...నరేంద్రవెాడీనాయకత్వంలో,కేంద్రమంత్రి,బండి.సంజయ్,బీజేపీపార్టీ,భారతదేశప్రజలఅభ్యున్నతియేధ్యేయంగా,పనిచేస్తుందిఅనిఅన్నారు.వేములవాడపట్టణం,9సంవత్సరల,కరువుకాలంలో,అప్పటి సర్పంచ్,గా నాపాలకవర్గం ఆధ్వర్యంలో, ఆకాశగంగ,పైపులు ద్వారా, వేములవాడ, పట్టణ ప్రజలుకు,మంచినీరుఅందించినఘనత,బీజేపీపార్టీదే,అని అన్నారు.బీజేపీబలపరిచ్చినకౌన్సిలర్,అభ్యర్థులకు,అండగాఉండాలనిపేర్కొన్నారు.బీజేపీ పార్టీ అభ్యర్థులును,ఓట్లువేసిగెలిపించాలి అని కోరారు...వేములవాడప్రజలఆశీస్సులులతో,ప్రజలుఅండదండలతో,బీ.జే.పీచైర్మన్,పీఠంకైవసంచేసుకొంటుందని, అని అన్నారు.

## సీఎం కప్ కబడ్డీ రన్నర్స్‌కు అభినందన

**కొడిమ్యాల,ఫిబ్రవరి 03,(ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలోని నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి క్రీడల్లో



నాచుపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి కబడ్డీ పోటీల్లో రన్నర్‌గా నిలవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతిభ కనబరచిన కబడ్డీ టీంను యువనాయకుడు బొడ్డెల్లి భరత్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఉపాధి హామీ పథకం పనులు వేగం పెంచాలి

### ఏపీ డి.ఎంపీడీవో

**కాల్వ శ్రీరాంపూర్. ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):**
ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న పనులను పూర్తి చేసేందుకు



కూలీలను పెంచాలని ఏపీడి ప్రవీణ్ కుమార్ ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి లు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని. మండల పరిషత్ సమావేశ మందిరంలో. మంగళవారం రోజున. ఉపాధి హామీ పథకం లో చేపట్టే పనులపై. ఫీల్డ్ అసిస్టెంట్లు. సెక్రెటరీలకు .అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో ఏపీఓ మంజుల .తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి

### బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

**సుల్తానాబాద్ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):**
కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుతో పాటు సుల్తానాబాద్ మున్సిపాలిటీని సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం సుల్తానాబాద్ పట్టణంలోని 2వ వార్డు గాజుల రాజమల్లు, 3వ వార్డు నిషాద్ రఫీక్ ప్రాంతాల్లో నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రజలను కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, సుల్తానాబాద్ పట్టణానికి నిరంతర అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో సుమారు రూ. 20 కోట్లతో పట్టణ అభివృద్ధి పనులు చేపట్టామని, అదనంగా రూ. 15 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పట్టణంలోని పెద్ద చెరువును రూ. 8 కోట్ల 50 లక్షలతో మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేస్తామని, ఐబీ పాత భవనాన్ని కూల్చివేసి రూ. 4 కోట్లతో నూతన గెస్ట్ హౌస్ నిర్మాణం చేపడతామని వెల్లడించారు. అలాగే, నూతన మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తెలంగాణ చౌరస్తా నుంచి గట్టపల్లి క్రాసింగ్ వరకు రూ. 7 కోట్ల 50 లక్షల వ్యయంతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నామని, పట్టణంలో దాదాపు 220కి పైగా



ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిరుపేద కుటుంబాలను ఆదుకున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమైందని విమర్శించిన ఎమ్మెల్యే, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే సుల్తానాబాద్ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, డాక్టర్ రమేష్, బిరుదు కృష్ణ, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 14వ వార్డులో గుర్రాల స్వప్న శ్రీనివాస్ ఇంటింటా ప్రచారం

**సుల్తానాబాద్ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):**
సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గుర్రాల స్వప్న శ్రీనివాస్ మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వార్డు ప్రజలతో ముఖాముఖీగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. 14వ వార్డు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని గుర్రాల స్వప్న శ్రీనివాస్ తెలిపారు. మరోసారి అవకాశం ఇస్తే 14వ వార్డును సుందరంగా, ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. గతంలో కౌన్సిలర్‌గా పనిచేసిన అనుభవంతో 14వ వార్డు అభివృద్ధికి విశేషంగా కృషి చేశానని ఆయన గుర్తుచేశారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణతో పాటు విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి వార్డును ఉత్తమ వార్డుగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. అన్ని



వర్గాల ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే, జీవితాంతం 14వ వార్డు ప్రజలకు రుణపడి ఉంటానని గుర్రాల స్వప్న శ్రీనివాస్ అన్నారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వనవిహారానికి వరాహాల స్వామి శ్రీ లక్ష్మినరసింహుడు



**బీర్ పూర్, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):**
భక్తుల కొంగుబంగారంగా నిలుస్తున్న బీర్ పూర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం వనమహోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామి వారు కొండపై నుంచి కిందకు వన విహారానికి వచ్చారు. అమ్మవారి అలకను తీర్చడానికి స్వామివారు వనప్రాంతానికి వచ్చారని అర్చకులు తెలిపారు. ప్రకృతిని కాపాడాలని స్వామి వారు వనదేవతను పూజించే కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు వోద్దిపర్తి పెద్ద సంతోష్ చిన్న సంతోష్ మధుకుమారాచార్యుల తో పాటు ఆలయ రేనవేషన్ కమిటీ చైర్మన్ చీర్నేని శ్రీనివాస్, మాజీ పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు ముప్పల రామచంద్రావు, బీర్ పూర్ సర్పంచ్ ఏలమట్ల హరీష్, ఎఫ్ఆర్వో శ్రీనాథ్, డి ఆర్ ఓ లు గిరయ్య , సదాశివుడు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గంగారం, ప్రకాష్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ శ్రీనివాస్, కిరణ్, నవీన్, రవీందర్ అడవి శాఖ సిబ్బంది, కమిటీ సభ్యులు యశోద రమేష్, సత్యనారాయణ, రాజేశం, సతీష్ భక్తులు పాల్గొన్నారు. భక్తులు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఉదయం, సాయంత్రం నిత్య హోమము, బలిహరణము, నిర్వహించరు స్వామివారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

# నేను చేసిన తప్పేంటి నాలుగు దశాబ్దాలుగా పార్టీకోసం పని చేయడమే పాపమా

**కష్టకాలంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన కార్యకర్తలకు అండగా ఉండటం నా బాధ్యత... కాదా**

**గుర్తు ఏదైనా నిజమైన కార్యకర్తల కోసం పనిచేస్తా**

**బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే తో చర్చించి జాబితా రూపొందించడం ఏమిటి**

**మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి**



**జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 3, ప్రజాజ్యోతి.ః** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఇటీవల జగిత్యాలకు వచ్చిన మిత్రుడు ఎంతటి వారైనా పార్టీ లైన్ దాటితే క్రమశిక్షణ చర్యలు ఉంటాయని అన్నారు..నాలుగు దశాబ్దాల కాంగ్రెస్ పార్టీ తో అనుబంధం ఉంది.నాలుగు దశాబ్దాలుగా ఎన్నో ఒడిదుడుకులు చూసిన..జగిత్యాల లో 2019 మినహా అన్ని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసింది.ప్రవాహానికి ఎదురీత లో కూడా జగిత్యాల, రాయికల్ మున్సిపల్ లో కార్యకర్తలు పట్టుదలతో పోటీ చెసి, కాంగ్రెస్ పార్టీ కి అండగా నిల్చున్నారు.టీ ఆర్ ఎస్ పాలనలో దశాబ్ద కాలం పోరాటం చేసినం,ప్రస్తుతం జగిత్యాల మున్సిపాలిటీ లో 50 వార్డుల్లో కనీసం 40 గెలుపొందుతాం,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది,కాబట్టి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు టిక్కెట్లు ఆశించడం తప్పా..కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేసి, కాంగ్రెస్ జెండా మోసిన వారి పేర్లను ప్రతిపాదించిన,అభ్యర్థులు ఎవరైనా కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పనిచేసిన వారికే టిక్కెట్లు ఇవ్వాలని కోరుకున్న ఉత్తమ్ కుమార్ రెడ్డి 50 మంది తో కూడిన జాబితా అందజేసిన అని అన్నారు, కాంగ్రెస్ పార్టీ నిబద్ధత గల రాజకీయ పార్టీ ,రాహుల్ గాంధీ ఆలోచన కు అనుగుణంగా,రాజ్యంగ నిబంధనలు కు అనుగుణంగా కొనసాగుతున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,జగిత్యాల ఎమ్మెల్యే, బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే కు పార్టీ ఫిరాయింపు చట్టం కింద నోటీసు ఇవ్వగా, స్పీకర్ కు తాను బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే అని అఫిడవిట్ ఇచ్చారు అని గుర్తు చేశారు.ఇటీవల ఎమ్మెల్యే గాంధీ భవన్ కు రావడం పై నిలదీసిన,అదే విధంగా బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యేను కూర్చోబెట్టుకొని మున్సిపల్ ఎన్నికల టికెట్ల పై చర్చించడం ఏమిటి,క్రమశిక్షణ ఎవరు ఉల్లంఘిస్తున్నారు,దేశం అంతా రాజ్యంగ పరిరక్షణ పాటుపడటమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని రాహుల్ గాంధీ పిలుపు నిచ్చారు కాదా,కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారి గతి ఏమి కావాలి,పదేళ్లు కష్టపడిన కార్యకర్తల తినే కాడి పళ్ళెం లాకెళ్ళితే ఎంత ఆవేదన ఉంటది,ఫైనల్ జాబితా..చేర్పులు మార్పులు ఏమిటి..పార్టీ లో ఏం జరుగుతోంది అనిఆవేదన వ్యక్తంచేశారు,మున్సిపల్ అధికారులు ప్రకటిస్తే గానీ ఎవరు కాంగ్రెస్ అభ్యర్థి అనేది తెలిసేలా లేదు అని అన్నారు,క్రమశిక్షణ గల కార్యకర్తగా రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా మాట్లాడటమే నేను చేసిన తప్పా,ఎవరు క్రమశిక్షణ ఉల్లంఘిస్తున్నారు.ఎన్నికల్లో జెండా మోసిన వారికి అవకాశం ఇస్తామనీ మీరే చెప్పారు,దశాబ్ద కాలంగా పార్టీని నమ్ముకున్న కాంగ్రెస్ కార్యకర్తల కు వలసవాదులకు,అవకాశ వాదులకు జరుగుతున్న పోటీ ఇది అని,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల హక్కులు కాపాడాల్సిన బాధ్యత నా పై ఉంది.పార్టీ కోసం పనిచేసినా వారీ అవకాశాలను కాజేస్తే సహించేది ఎలా,జీవితంలో ఒక్కసారి కూడా కాంగ్రెస్ పార్టీ జెండా పట్టని వారికి బీ ఫారం ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలు ఏం కావాలి..రాయికల్లోఏకాభిప్రాయంతో జాబితా ఇస్తే,సగానికి పైగా కాంగ్రెస్ జెండా పట్టని వారికి బీ ఫారం ఇస్తే, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బరి లో నుండి ఉపసంహరించుకున్నారు.నేను, చేసిన తప్పు ఏందీ.. పాపం ఏమిటి..తెలంగాణ ఉద్యమ సమయంలో రెండుసార్లు పార్టీ ఆదేశాల మేరకు క్రమశిక్షణ గల కేసీఆర్ పై రెండు సార్లు పోటీ చేసిన కదా,నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేస్తున్న,గాంధీ భవన్ లో మున్సిపల్ ఎనికలపై చర్చించే అంతర్గత సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొనడం పై నేను ప్రశ్నించడమే తప్పు అయితే నా పై చర్య తీసుకోండి,నా మీద కోపం కార్యకర్తల పై చూపడం ఏమిటి,నేను ప్రతిపాదించిన జాబితా పై అభ్యంతరం ఉంటే కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి, ప్రకటించాలి కదా,ఫైనల్ జాబితాలో పేర్లు ప్రకటించిన వారి పేర్లు మార్చడం ఏమిటి,పార్టీ ఆలోచన విధానాన్ని.. సిద్ధాంతాన్ని ఎవరు అతిక్రమిస్తున్నారు,దేశంలో రాహుల్ గాంధీ జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ అంటూ పని చేస్తుంటే, ఇక్కడ ఏం జరుగుతుంది అని ప్రశ్నించారు,కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన వారికి అండగా నిలవడం నా బాధ్యత అవునా కాదా...చెప్పాలి..కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారి కోసం ప్రజల్లోకి వెళ్లాల, వలస వాదులకు అనుగుణంగా ప్రచారం చేయాల అని నిలదీశారు.నిజమైన కాంగ్రెసు పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తాను..నాకు జరిగిన అన్యాయం గురించి మాట్లాడటం లేదు, కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు అన్యాయం జరుగుతుంటే మాట్లాడుతున్న,జెండా మోసిన కార్యకర్తలకు అండగా నిలుస్తాను ,కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయం అఖిల భారత నాయకులు రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తా అని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

# రెండుసార్లు ఓటమి అయినా వెనక్కి తగ్గని ధైర్యం

**ఈసారి ఆశీర్వాదం కోరుతున్న ఏలుగూరి శ్వేతా కిరణ్**




**కోరుట్ల,ఫిబ్రవరి 03 ప్రజాజ్యోతిః** కోరుట్ల పట్టణంలో 31వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏలుగూరి శ్వేతా కిరణ్ ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను భావోద్వేగంగా కలుసుకుంటున్నారు. గత రెండు ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో పరాజయం ఎదురైనా, ప్రజల్ని వదలకుండా వార్డు అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేశారని అన్నారు.ఓటమిని ఓర్పుగా మార్చుకున్న నాయకత్వం పరాజయం తనను నిరుత్సాహపరచలేదని, అది పట్టుదలకు బలం ఇచ్చిందని శ్వేతా కిరణ్ తెలిపారు. ఓటమి నేర్పిన ఓర్పే నా అసలైన శక్తి అని పేర్కొంటూ, ప్రజల నమ్మకాన్ని కోల్పోకుండా సేవ కొనసాగించానని చెప్పారు.అధికారం లేకపోయినా తాగునీరు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక సమస్యలపై అధికారులను నిరంతరం సంప్రదిస్తూ ప్రజల పక్కనే నిలిచిన సందర్భాలను గుర్తు చేశారు. సమస్యల పరిష్కారంలో రాజకీయం కాకుండా మానవీయతే తన మార్గమని చెప్పారు.స్వల్ప ఓట్లతో ఓడినా సేవను వదలని మనసుతో ప్రతి గల్లీ సమస్యను తనదిగా భావించి పరిష్కారానికి కృషి చేశానని శ్వేతా కిరణ్ తెలిపారు. వార్డు సమస్యలే తన బాధలుగా మోసుకుంటూ, అవసర సమయంలో అందుబాటులో ఉండటమే తన రాజకీయ లక్ష్యమని స్పష్టం చేశారు.ఒక్కసారి ఆశీర్వదించండి. మాటలతో కాదు పనితోనే అభివృద్ధి చేసి చూపిస్తాను అంటూ ఆమె ఓటర్లను కోరారు. ఇంటింటా ప్రచారంలో మహిళలు, వృద్ధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సానుకూల స్పందన వ్యక్తం చేశారు.31వ వార్డులో ఈసారి ఎన్నికలు కేవలం ఓటింగ్‌కే పరిమితం కాకుండా, ప్రజల నమ్మకానికి పరీక్షగా మారినట్టు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# అఖిల భారత మహాసభ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ



**మేడిపల్లి ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి)ః**అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో భీమారం మండల కేంద్రంలోని కమ్మరిపేట మల్లన్న ఆలయంలో కల్యాణోత్సవం సందర్భంగా మల్లన్న సన్నిధిలో స్వామివారిని దర్శించుకుని పూజలు చేయడం జరిగింది. అనంతరం యాదవ కులబాంధవుల సమక్షంలో రాష్ట్ర సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పరమార్లు మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆశీసులతో యాదవులు అన్ని రంగాల్లో ముందు ఉండాలని యాదవులు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని పార్టీలకతీతంగా యాదవులు ఏ పార్టీలో ఉన్న రాజకీయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బినవేని ముకేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేష్ యాదవ్, రాచర్ల హనుమాండ్లు యాదవ్, యువజన విభాగం జనరల్ సెక్రెటరీ కుంభం మహేష్ యాదవ్, నియోజక వర్గ అధ్యక్షులు అదే లక్ష్మీరాజం, మండల అధ్యక్షులు రెబ్బాస్ మల్లన్న యాదవ్, మేడిపల్లి మండల అధ్యక్షులు అదే రమేష్ యాదవ్, జిల్లా సలహాదారు రత్నాకర్ యాదవ్, బొడ్డు బక్కన్న, మండల యూత్ అధ్యక్షుడు పంచాతీ మహేష్ యాదవ్ యాదవ కుల బాంధవులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో టికెట్ల లొల్లి

**30-20 ఫార్ములా తో మాజీ మంత్రి జీవన్ రెడ్డి వర్గంలో**

**అసంతృప్తి.పంతం నెగ్గిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**జగిత్యాల ప్రతినిధి , ఫిబ్రవరి 3 ,ప్రజా జ్యోతిః** జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లో బీఫామ్‌ల వివాదం చిచ్చు రేపింది. రోజుకో మలుపు తిరిగిన బి ఫామ్ లొల్లి 30 -20 ఫార్ములా తో ముగిసింది దీంతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మధ్య ఆధిపత్య పోరు మరింత ముదిరింది, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ల పంపిణీ విషయంలో జీవన్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తమ కడుపు కొట్టారని, అతని ఇంటిని ముట్టడిస్తామని కాంగ్రెస్ కార్యకర్తలుహెచ్చరించారు. మొత్తం 50 వార్డుల్లో 30టికెట్లు సంజయ్ కుమార్ వర్గానికి, 20 టికెట్లు జీవన్ రెడ్డి వర్గానికి కేటాయించడంతో విభేదాలుతీవ్రమయ్యాయి. పార్టీ అంతర్గత విషయాల్లో ఎమ్మెల్యే సంజయ్ జోక్యం చేసుకోవడంతో జీవన్ రెడ్డి తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు.టికెట్ల కేటాయింపుపైఅసంతృప్తితో జీవన్ రెడ్డి వర్గం ఆందోళన చేపట్టారు, కండువా మోసిన ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్తలకు బీ-ఫారమ్‌లు ఇవ్వకుండా, పార్టీ మారిన వారికి ఇచ్చారని జీవన్ రెడ్డి నివాసం వద్ద కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు,ఎమ్మెల్యే సంజయ్ తమ కడుపు కొట్టాడని ఆరోపించిన ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్తలు, అవసరమైతే ఆయన ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.,టికెట్ల వివాదం నేపథ్యంలో ఎమ్మెల్యే సంజయ్ క్యాంపు కార్యాలయం, ఆయన నివాసం వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.ఐదుగురు అభ్యర్థుల పేరు మార్పు. కాంగ్రెస్ పార్టీలో 30-20 ఫార్ములాలో జీవన్ రెడ్డికి చెందిన ఐదుగురు అభ్యర్థుల పేర్లు మార్పు చేసి సంజయ్ వర్గానికి కేటాయించడంతో వివాదం మరింత ముదిరింది ,దీంతో 35 సంజయ్ వర్గానికి ,15 జీవన్ రెడ్డి వర్గానికి ఇచ్చినట్లుఅయింది. బి ఫామ్ చింపివేత .. రభస..జీవన్ రెడ్డి వర్గానికి చెందిన అభ్యర్థి నామినేషన్ పత్రాన్ని సంజయ్ వర్గం చింపివేయడంతోజగిత్యాల మున్సిపాలిటీలో ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్తలకు, జంపింగ్ కార్యకర్తలకు మధ్యతీవ్ర రచ్చ జరిగింది,29వ వార్డులో మొదట జీవన్ రెడ్డి వర్గానికి చెందిన అభ్యర్థి లావణ్యకు టికెట్ కేటాయింపు చేయగా, ఆఖరి నిమిషంలో లావణ్యకు టికెట్ రద్దు చేసి సంజయ్ వర్గానికి చెందిన తేజస్వినికి కేటాయిస్తూ మార్పులు చేశారు, నామినేషన్ కేంద్రం వద్ద నామినేషన్ వేసేందుకు వచ్చిన లావణ్య బీఫాంను సంజయ్ వర్గం చింపెయ్యగా ,జీవన్ రెడ్డి వర్గాన్ని చెందిన అభ్యర్థి లావణ్య అధికారుల వద్ద కంటతడి పెట్టుకున్నారు, చివరకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జోక్యంతో జీవన్ రెడ్డి వర్గానికి చెందిన లావణ్య బీఫామ్ తీసుకున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో భారీ విజయం దిశగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ

**- వర్కింగ్ ప్రెసిడెంట్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జ్ మాదం రజిని కుమార్**



**మెట్‌పల్లి, ఫిబ్రవరి 3, ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ భారీ విజయం దిశగా ముందుకెళ్తోందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జ్ మాదం రజిని కుమార్ అన్నారు.పట్టణంలోని ఎన్.జే. కాంప్లెక్స్ వద్ద తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న, రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాష ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా అధ్యక్షులు సాయిని పాపన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి జోరిగే రజిత ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రజిని కుమార్ మాట్లాడుతూ.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ప్రధాన పార్టీలకు జెండాలు మోసి, ప్రభుత్వాల మోసాలను భరించారని అన్నారు. ఆవేదనతో ఉన్న ప్రజలు తీన్మార్ మల్లన్న నాయకత్వంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీని ఉద్యమాత్మకంగా నిర్మించుకొని "మనమెంతో -- మనకంత" అనే నినాదంతో రాజ్యాధికారం సాధించే దిశగా అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు.గత టీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు ప్రజలను మోసం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే ధోరణిని కొనసాగిస్తోందని విమర్శించారు. రెడ్డి, రావుల ఆధిపత్య రాజకీయాలపై విసిగి వేసారిన బడుగు, బలహీన వర్గాల ప్రజలు తమ పాలన తమకంటూ ఉండాలనే సంకల్పంతో ఉద్యమంలా ముందుకు వస్తున్నారని తెలిపారు.అందుకే పార్టీలకతీతంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అభ్యర్థులకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ బీ-ఫారంలు అందించి బరిలోకి దింపామని చెప్పారు. ఈ అభ్యర్థులను ప్రజలంతా ఐక్యంగా గెలిపించి, తమ రాజ్యాధికారాన్ని స్థాపించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ ఆకుల హనుమాండ్లు, జిల్లా యూత్ విభాగం అధ్యక్షులు గుడ్ల తిరుపతి, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు బూత్కూరి మధు, జిల్లా సహాయ కార్యదర్శి జైనుద్దీన్, కోరుట్ల మండలం అధ్యక్షులు కమల్ అహ్మద్, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు క్యాతం లావణ్య, రైతు విభాగం మండల అధ్యక్షులు ఆకుల అంజయ్య, ఏశాల సుశీల, గట్టిపల్లి రాజశేఖర్, అల్లె పాండురంగ, జోరిగే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి పనిచేయని వారికి కాంగ్రెస్ టికెట్లు

**- కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపు లేదు**

**- పట్టణ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా**



**మెట్‌పల్లి,ఫిబ్రవరి 3, ప్రజా జ్యోతి :** పట్టణ కాంగ్రెస్ పార్టీలో పార్టీ కోసం నిబద్ధతతో కష్టపడ్డ కార్యకర్తలకు సరైన గుర్తింపు లభించడం లేదని, పార్టీకి ఎలాంటి సేవ చేయని వ్యక్తులకు టికెట్లు ఇవ్వడం ద్వారా ఇది మరోసారి నిరూపితమైందని పట్టణ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం మెట్‌పల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాను గత ముప్పై సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్నానని తెలిపారు. రాబోయే పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో 9వ వార్డు నుంచి కాంగ్రెస్ టికెట్ ఆశించగా, పార్టీకి సంబంధం లేని వ్యక్తికి టికెట్ కేటాయించడం తీవ్ర అన్యాయమని అన్నారు.పార్టీ కార్యకర్తగా, పట్టణ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ ఉనికిని కాపాడేందుకు తాను చేసిన సేవలను ఆయన గుర్తు చేశారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రతిపక్ష హోదాలో ఉండి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ధర్నాలు, రాస్తారోకోలు, దీక్షలు నిర్వహించానని తెలిపారు. ఈ క్రమంలో పలుమార్లు అర్ధరాత్రి అరెస్టులు ఎదుర్కొని, పోలీస్ స్టేషన్లలో నిర్బంధించబడ్డానని, పార్టీ కోసం కేసులు కూడా నమోదయ్యాయని పేర్కొన్నారు.తన స్థానంలో బీ--ఫాం పొందిన వ్యక్తి గతంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులపై రెబల్‌గా పోటీ చేయడమే కాకుండా, ఇతర పార్టీల అభ్యర్థులకు మద్దతు ఇచ్చిన వ్యక్తి అని ఆయన ఆరోపించారు. అలాంటి వ్యక్తికి టికెట్ ఇవ్వడం పార్టీ కష్టపడ్డ కార్యకర్తలను అవమానించడమేనని అన్నారు.పార్టీ తన సేవలను గుర్తించకపోయినా, తాను కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటానని స్పష్టం చేసిన పాషా, ఈ ఎన్నికల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు.

# మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత




**వీనవంక, జనవరి 3, ప్రజా జ్యోతి :** వీణవంక మండలం, మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కర్రె కనుకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మల్లారెడ్డిపల్లి గ్రామ మూడవ వార్డు మెంబర్ కర్రె నాని యాదవ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢమైన సానుభూతిని తెలియజేశారు. అనంతరం మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేసి మానవీయతను చాటుకున్నారు. కష్టకాలంలో అండగా నిలిచిన నాని యాదవ్ చర్యను గ్రామస్తులు నందించారు. ఈ కార్యక్రమంలో మార్త రాజేష్, కొమురె శ్రీనివాస్, రాయనవేని సమ్మయ్య, కర్రె శ్రీనివాస్, కర్రె వెంకటస్వామి, రాయనవేని తిరుపతి, దూలం సురేష్, దూలం సదయ్య, పూదరి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# నామమాత్రంగా సామాజిక తనిఖీ

**- 556 పనులకు రూ.7.57కోట్లు ఖర్చు**

**- రికవరీ రూ.70 వేలు**

**- కోట్ల పనులకు వేలల్లోనే రికవరీ**




**కొడిమ్యాల,ఫిబ్రవరి 03,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఉపాధిహామీ పనులపై ఎంపీడీఓ స్వరూప ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు.సమావేశానికి స్పెషల్ ఆఫీసర్ శ్యామ్ కుమార్,డిఆర్డీవో రఘువరన్,అదనపు డిఆర్డీవో మదన్మోహన్,అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి దేవేందర్ రెడ్డి,సోషల్ ఎస్ఆర్పీ సంజీవ చారి హాజరయ్యారు.ఉపాధిహామీ చట్టంలో భాగంగా మండలంలోని పంచాయతీలలో ఏప్రిల్ 1 2024 నుంచి మార్చి 31 2025 వరకు జరిగిన పనులకు 16వ విడత సామాజిక తనిఖీ బృందం తనిఖీ చేసారని తెలిపారు. మండలంలోని 24 గ్రామాల్లో సుమారు రూ.7.57 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. అయితే తనిఖీల్లో గుర్తించిన లోటుపాట్లకు సంబంధించి కేవలం రూ.70 వేల వరకు మాత్రమే రికవరీ విధించడంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి.అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం ఏడున్నర కోట్ల రూపాయల వ్యయంతో పనులు నిర్వహించినప్పటికీ లోపాలు మాత్రం స్వల్పంగా గుర్తించడంతో పాటు రికవరీ వేల రూపాయలకే పరిమితమైంది. దీంతో కోట్ల పనులకు వేలల్లోనే రికవరీ కావడంతో సామాజిక తనిఖీ ప్రక్రియ నామమాత్రంగానే జరిగినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# కరెంటు షాక్‌తో వ్యక్తి మృతి

**మెట్ పల్లి, ఫిబ్రవరి 3, ప్రజా జ్యోతి :** మల్లాపూర్ మండలం ధర్మారం గ్రామానికి చెందిన దండే నరసింహులు (46) జీవనోపాధి నిమిత్తం గత కొన్ని రోజులుగా పశువులను కాచుకుంటూ వేంపేట గ్రామంలో నివసిస్తున్నాడు.సోమవారం ఉదయం సమయంలో చేపలు పట్టేందుకు వేంపేట గ్రామ శివారులోని వాగుకు వెళ్లాడు. ఈ క్రమంలో కరెంటు వైర్ ఉపయోగించి చేపలు పట్టే ప్రయత్నం చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుని భార్య దండే నర్సు (35) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు వేంపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. కిరణ్ తెలిపారు.



# అర్హులకు అందని స్కూటీలు



**గొల్లపెల్లి ఫిబ్రవరి 3 (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో అర్హులు వికలాంగులు వంగవైకల్యం ఉన్నవారికి అర్జీ పెట్టుకున్న స్కూటీ రాదు... ఇటీవల కాలంలో గత వారా రోజుల కింద ప్రభుత్వం తరపున అంగవైకల్యం కలిగిన వికలాంగులకు స్కూటీలు మంజూరు చేసిన విషయం తెలిసినదే దేవుడు కరుణించిన పూజారి కరుణించుడు అనే సామెతలో మండల కేంద్రంలోని నాయకుల వ్యవహారం నడుస్తోంది అర్హులైన వికలాంగులకు స్కూటీ రావాలంటే ఆ నాయకుడికి భజన చేయాలి చేస్తేనే స్కూటీ మంజూరు చేస్తాం అన్నట్టుగా చేస్తున్నారని స్థానిక వికలాంగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈమధ్యకాలంలో వికలాంగుల పత్రం పొందిన వారికి మాత్రం స్కూటీ వచ్చింది కానీ పుట్టుకతో అంగవైకల్యం వున్నవారికి మాత్రం స్కూటీ రాలేదు అనే విషయం మండల వాసుల్లో చర్చ నిశ్చయంగా మారిన వికలాంగుల స్కూటీ ముచ్చట

# ప్రతిభను మెరుగుపరచుకొని పాఠశాలకు. మంచి పేరు తీసుకురావాలి

**ఎంపీడీవో. కలికోట రామ్మోహనచారి**



**కాల్వ శ్రీరాంపూర్ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):** ప్రతిభ మెరుగుపరచుకొని జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో బహుమతులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి. ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి. క్రీడాకారులకు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల. జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఆవరణలో నిర్వహించిన. సీఎం కప్పు క్రీడా పోటీలు. మంగళవారం రోజున ముగిసాయి. వివిధ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి .సిరిమల్ల మహేష్. ప్రధానోపాధ్యాయురాలు. సునీత గ్రామ సెక్రెటరీ ప్రసాద్. వేద వ్యాస పాఠశాల ప్రిన్సిపాల్. ఉమామహేశ్వర్. వ్యాయామ .ఉపాధ్యాయులు కుమార్. ప్రశాంత్ రెడ్డి .దుర్గ ప్రసాద్. శ్రీకాంత్. నజీమ్ .నరేష్. వినోద్ .కృష్ణవేణి .జోష్న. క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు మున్సిపాలిటీ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు వీరే

**- ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్**






**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రం నూతనంగా ఏర్పడ్డ ములుగు మున్సిపాలిటీ ఎన్నికల కోసం 20వార్డులకు అభ్యర్థులను జిల్లా కాంగ్రెస్ పార్టీ మంగళవారం ప్రకటించింది. 1వ వార్డు అలోత్ పద్మ దేవ్ సింగ్ (ఎస్టీ మహిళ),2వ వార్డు బూజుగుండ్ల మొగిలి(ఎస్సీ జనరల్),3వవార్డు యాసం వసంత రవికుమార్ (జనరల్ మహిళ),4వ వార్డు గుంటోజు పావని నిరంజన్ (జనరల్ మహిళ),5వ వార్డు గుగ్గిళ్ళ దివ్య సుజన్(ఎస్సీ మహిళ),6వ వార్డు చింత నిప్పుల చంద్రకళ బిక్షపతి (బీసీ జనరల్), 7వ వార్డు వంగ సుమలత రవి యాదవ్(జనరల్),8వ వార్డు నల్లెల్ల స్వాతి భరత్ కుమార్ (జనరల్ మహిళ),9వ వార్డు వేల్పుల శ్రావణి భరత్ రావు(బీసీ మహిళ),10వ వార్డు గజ్జెల సుస్మిత(బీసీమహిళ), 11వ వార్డు కేశెట్టి నవీన్(బీసీ జనరల్),12వ వార్డు కక్కెర్ల అశోక్ గౌడ్(జనరల్),13వ వార్డు చిలు వేరు సాంబయ్య(ఎస్సీ జనరల్), 14వ వార్డు షాహిన్ మీర్జా (జనరల్ మహిళ),15వవార్డు బండారు నిర్మల హరినాథం (బీసీ మహిళ), 16వ వార్డు ఎండీ కుత్బుద్దిన్ (జనరల్),17వ వార్డు ఇమ్మడి రాజు యాదవ్(బీసీ జనరల్),18వ వార్డు జక్కుల కోమల (రేవంత్ యాదవ్), 19వ వార్డు పొదాల ఓంప్రకాష్ (జనరల్),20వ వార్డు హెట్కర్ ప్రశాంత్(ఎస్టీ జనరల్)ను ఎంపిక చేశారు.20 మంది కౌన్సిలర్ సభ్యులకు బి ఫోమ్స్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ అందజేశారు.

# కలెక్టర్ దివాకర్ ను సన్మానించిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** మేడారం మహా జాతరలో గద్దెల పునర్నిర్మాణంలో అహర్నిశలు శ్రమించి అక్కడే ఉంటూ పనులు పర్యవేక్షించి మేడారం జాతరను విజయ వంతం చేసిన కలెక్టర్ దివాకరను తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు కలెక్టర్ కు అసోసియేషన్ డైరీ అందజేశారు.అదేవిధంగా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ,రెవెన్యూ అధికారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ములుగు అదనపు కలెక్టర్, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం.సంపత్ రావు, సెక్రెటరీ జీవన్ కుమార్, ట్రెజరర్ ప్రకాష్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ కొమురయ్య,సంఘం నాయకులు ఏం.రాజు,బి. శ్రీనివాస్,లక్ష్మణ్ నాయక్, యశ్వంత్,విజయభాస్కర్ శైలజ,రఫీక్,దుర్గారావు,శంకర్,రాజేశ్వరరావు,డిరాజు,బి.బాలయ్య,టిసారంగ పాణి,జి.రాజ్ కుమార్, మాధవి శీతల్,సునీత, సందీప్,రహీం అహ్మద్, దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడెడ్ రిటైర్డ్ ఉపాధ్యాయులకు యూనిక్ ఐడి కేటాయించాలి

**- డిఈఓ కు వినతిపత్రం అందించిన టిపిటిఎఫ్ బాధ్యులు**



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 03(ప్రజాజ్యోతి):** 2024 మార్చి నుండి రిటైర్ అయిన ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ట్రెజరి యూనిక్ ఐ డి నంబర్ కేటాయించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్) బాధ్యులు మంగవరం డిఈఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరి అశోక్ మాట్లాడుతూ రిటైర్డ్ ఉపాధ్యాయుల జాబితాను జిల్లా డీఈఓ కార్యాలయం నుండి రాష్ట్ర కార్యాలయానికి ప్రతిపాదనలు పంపించాలని తద్వారా రిటైర్ అయిన ఎయిడెడ్ ఉపాధ్యాయులకు రావలసిన పెన్షన్ ప్రయోజనాలు మరియు భవిష్యత్తులో ప్రభుత్వం ఇచ్చే డిఏ, పి ఆర్ సి లకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉంటుందని తెలిపారు. అందుకు అనుగుణంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుండి రిటైర్డ్ టీచర్ల జాబితా తెప్పించుకొని రాష్ట్ర అధికారులకు వెంటనే పంపి రిటైర్డ్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఊటుకూరి అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు జట్టబోయిన స్వామి, రాష్ట్ర పూర్వ కార్యదర్శి కడారి భోగేశ్వర్, పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్,సభ్యులు అశోక్ మరియు జిల్లా బాధ్యులు భీమల్ల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన బాలికలు




**ధర్మారం,ఫిబ్రవరి3(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. ముఖ్యంగా బాలికల విభాగంలో పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి. కబడ్డీ,వాలీబాల్,కోకో మరియు అథెంటిక్స్ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సుమలత,ఎంఈఓ ప్రభాకర్ బహుమతులు అందజేశారు. మండలంలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఉపాధ్యాయులు, అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ... క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ,జట్టు స్ఫూర్తి పెంపొందుతాయని వారు తెలిపారు.సీఎం కప్ వంటి పోటీలు గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు మంచి వేదికగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, క్రీడా ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థినులను ప్రోత్సహించారు.

# మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు

**పాల్గొన్న ఎంపీడీవో, తహశీల్దార్, ఎస్సై**

**ఖానాపూర్/ఫిబ్రవరి: 3(ప్రజా జ్యోతి):** ఖానాపూర్ మండలం అశోక్ నగర్ సైనిక్ స్కూల్ ఆవరణలో ఎంపీడీవో వనపర్తి అద్వైత ఆధ్వర్యంలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించారు. గ్రామీణ స్థాయిలో పలు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు మండల స్థాయి క్రీడల్లో తలపడ్డారు. ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ.. గ్రామీణ స్థాయిలో ఉత్తమ నైపుణ్యం కలిగిన క్రీడాకారులను గుర్తించేందుకు సీఎం కప్ క్రీడలు దోహదపడతాయన్నారు. క్రీడలతో శారీరిక, మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సంగునూరు రమేష్, ఎస్సై రఘుపతి తదితరున్నారు.

## అభ్యర్థులకు బి ఫారాలు అందజేసిన

# టిఆర్పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 3.** మంగళవారం రోజున భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఐదు వార్డులకు గాను తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేయడం జరిగింది. తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న గారి ఆదేశాలు, రాష్ట్ర కమిటీ మార్గదర్శకాల మేరకు టీఆర్పీ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఐదుగురు అభ్యర్థులకు అధికారికంగా బీ-ఫారాలు అందజేసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.అభ్యర్థులవివరాలు చూసినట్లయితే 10 వ వార్డ్ అవధూత కవిత, 18 వ వార్డు గాజ వేణుగోపాల్, 22 వ వార్డు కొటం సౌమ్య,28 వ వార్డ్ ఇనుగాల ప్రణయ్ రాజ్ 29 వ వార్డు మామిడి శ్రీకాంత్ కు అందజేశారు.ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ, తెలంగాణలో బహుజనుల ఆశలు, ఆకాంక్షలకు ప్రతినిధిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిలబడుతోందని తెలిపారు. గతంలో ఎన్నికలు వచ్చినప్పుడు ఇతర పార్టీల కార్యాలయాల ముందు బ్రతిమిలాడే పరిస్థితి ఉండేదని, నేడు మన పార్టీ నుంచే మన బహుజన అభ్యర్థులకు బీ-ఫారాలు ఇవ్వడం గర్వకారణమని అన్నారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన టీఆర్పీ పార్టీ అభ్యర్థులను ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం టీఆర్పీ పార్టీ అభ్యర్థులు ప్రజల పక్షాన నిలబడి నిజాయితీగా పనిచేస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.